## క్లుప్తంగా

### గ్రామాల అభివృద్ధికి కృషి


ఎంపీడీవో వెంకటసూర్యసాయి

చిల్లకూరు : మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీడీవో వాయుగండ్ల వెంకట సూర్యసాయి తెలిపారు. ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో నిర్మలాదేవి పదోన్నతిపై వెళ్లారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతోపాటు గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెపారు.

### గోవిందు మాధవయ్యకు డాక్టరేట్


మాధవయ్యను అభినందిస్తున్న ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న గోవిందు మాధవయ్యకు విక్రమ సింహపురి యూనివర్సిటీ డాక్టరేట్ అందజేసింది. ఆయన ఏ క్రిటికల్ రీడింగ్ ఆఫ్ ఆర్కే నారాయన్స్ సెలక్ట్ ఫిక్షన్- ఏ స్టడీ అనే అంశంపై పరిశోధన చేశారు. ఆయనను కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, హెచ్‌వోడీ రవీంద్రారెడ్డి అభినందించారు.

### అయ్యప్ప అన్నదాన ట్రస్టు సేవలు అభినందనీయం


స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డిస్తున్న దీపిక

నాయుడుపేట టౌన్ : పట్టణంలోని పిచ్చిరెడ్డితోపు వీధిలో ఉన్న అయ్యప్ప అన్నదాన సేవ ట్రస్టు సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక తెలిపారు. ట్రస్టు వద్ద బుధవారం అయ్యప్ప స్వామి పూజ చేపట్టారు. ఇందులో దీపిక, బాలాజీ దంపతులు పాల్గొని అయ్యప్ప మాలధారులకు అన్న ప్రసాదాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కె.జయరామయ్య, గురు స్వామి పాల్గొన్నారు.

### గడువులోపు ఓటరు జాబితా సిద్ధం చేయాలి

గూడూరు రూరల్ : ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువు లోపు ఓటరు ఓబితాను సిద్ధం చేయాలని గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ ఆదేశించారు. ఆయన బుధవారం రాత్రి డివిజన్‌లోని అన్ని మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా ప్రతి ఇంటిలోనూ ఓటర్లను గుర్తించి పేర్లు రెండు పర్యాయాలు నమోదై ఉంటే నోటీసులు ఇచ్చి ఒక ఓటు తొలగించాలన్నారు. ఓటరు జాబితాలో తప్పలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్లేట్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ

కలువాయి: మాజీ సర్పంచ్ ఇందిర జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం తోపుగుంట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రఘురామిరెడ్డి యువత ఆధ్వర్యంలో ప్లేట్లు, వాటర్ బాటి ళ్లు, తినుబండారాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శేషగిరిరావు, హెచ్‌ఎం యడ్ల సురేష్, యువత సభ్యులు హరికృష్ణ, దేవా, చిన్నయ్య, మధు, ప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.

### సొంత ఇంటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యం

కలువాయి: పేదల సొంత తింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను శరవేగంగా పూర్తిచేస్తున్నట్టు జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. నూకనపల్లిలోని జగనన్న కాలనీలో బుధవారం ఇళ్ల నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, సర్పంచ్ సుంకు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

దొరవారిసత్రం : గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని డీసీసత్రం పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య తెలిపారు. ఆయన బుధవారం ఏకొల్లు గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కొత్తపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. అదే విధంగా ఎస్టీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది కిరణ్, మైథిలి, శ్రావణి, డోరతి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

### వెందోడు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలని వినతి

బాలాయపల్లి (డక్కిలి) : బాలాయపల్లి మండలం వెందోడు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షురాలు డి.ప్రశాంతిరాజు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కోండూరు వెంకట సుధాకర్‌రాజు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగూరురాజు కోరారు. వారు బుధవారం గుంతకల్ సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ సోమశేఖర్‌నాయుడుకు వినతి పత్రం అందజేశారు.

# రాష్ట్రాభివృద్ధికి మరోసారి జగన్ కావాలి



గూడూరు రూరల్ : పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని జాంధ్ర వీధి సచివాలయ పరిధిలో బుధవా రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మ్యానిఫెస్టోలోని ప్రతి హామీని అమలు చేశారని తెలిపారు. అనంతరం మార్కెట్ సెంటర్‌లో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు బత్తిన విజయకుమార్, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, నారాయణరెడ్డి, బట్టా గోపీయాదవ్, అజీజ్‌ఖాన్, మురళి, జమ్మళ్లవాసు, సుకన్య, ఆల్తాఫ్ పాల్గొన్నారు.

**జగనన్నతోనే ప్రజా సంక్షేమం**

సైదాపురం: జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ పాట్లూరు వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సుమతి, ఉపసర్పంచ్ అబ్బిరాజు తెలిపారు. చాగణం రాజుపాళెం సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పురుషోత్తంశివకుమార్, నేతలు పరుశురామ్‌రాజు, వెంకటేశ్వర్లురాజు, కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**చేసిన పనులను చూసి ఆశీర్వదించండి**

కలువాయి: సీఎం జగనన్న చేసిన పనులను చూసి మరోమారు ఆశీర్వదించాలని కలువాయి జెడ్పీటీసీ అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఉయ్యాలపల్లి సచివాలయం వద్ద బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం.యజ్ఞపవన్ పాల్గొన్నారు.

**జగనన్న సేవలను కొనసాగించుకుందాం**

పెళ్లకూరు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ దేశంలో ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేవలను కొనసాగించుకుందామని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. పెళ్లకూరులో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావా లంటే కార్యక్రమం నిర్వహించారు. సీఎం చిత్ర పటా నికి పాలాభిషేకం చేశారు. సర్పంచ్ తడగల వాణి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఉచ్చూరులో మా నమ్మకం నువ్వే జగన్**

దొరవారిసత్రం : ఉచ్చూరులో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాలు నిర్వహించారు. ఉచ్చూరు గ్రామ సచివాలయం పరిధి లో నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందిన లబ్ధి గురించి ఎంపీడీవో రఘురామయ్య తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఖాదర్‌మస్తాన్, వీఆర్వో అయ్యప్ప పాల్గొన్నారు.

**వలంటీర్లతో ఇంటి వద్దకే పథకాలు**

చిల్లకూరు : ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించేందుకే వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు జెడ్పీటీసీ మన్నెం శీనయ్య తెలిపారు. మండలంలోని నెలబల్లిరెట్టపల్లి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ మాణిక్యం, జేసీఎస్ కన్వీనర్ మనోజ్‌కుమార్‌రెడ్డి, అన్నంరెడ్డి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

**జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం**

వెంకటగిరి రూరల్ : జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని చింతగుంట పంచాయతీలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ చెంచు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

**జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం**

నాయుడుపేట టౌన్ : ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని జేసీఎస్ అర్బన్ కన్వీనర్ చదలవాడ కుమార్ కోరారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఎల్‌ఏ సాగరం సచివాలయం వద్ద బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ కాలగంధ సుమ, ఆర్‌ఐ షాజహాన్, ఎంఎల్‌ఓ షరీఫ్, సచివాలయ కన్వీనర్ రమణమ్మ, సునిల్, ఎస్.మోహన్ పాల్గొన్నారు.

**మేలును గుర్తించండి**

నాయుడుపేట: చేసిన మేలును గుర్తించి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డికి తోడుగా నిలవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మీ కోరారు. మండలంలోని పూడేరు సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ శాంతమ్మ, నాయకులు చెంగారెడ్డి, రమేష్ రెడ్డి, రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు భూపయ్య, రత్నమ్మ పాల్గొన్నారు.

**సీఎం జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి**

బాలాయపల్లి (డక్కిలి) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబి చౌదరి తెలిపారు. మండలంలోని నిడిగల్లు సచివాలయంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వలంటీర్లకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో నిడిగల్లు, సిద్ధాగుంట సర్పంచులు గాయత్రి, రత్నమ్మ, రంగనాథం, శ్రీనివాసులురెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, హనుమంత రెడ్డి, వెంకటరమణారెడ్డి, దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

**మళ్లీ జగనే సీఎం కావాలి**

డక్కిలి: రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలని ఎంపీపీ గోను రాజశేఖర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాలసులురెడ్డి తెలిపారు. మండలంలోని పాతనాలపాడులో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దగ్గవోలు సొసైటీ అధ్యక్షు డు జీ శ్రీనివాసులు నాయుడు, నాయకులు జీ అరుణాచలం నాయుడు, పీ అనిల్‌కుమార్ యాదవ్, ఎం నారాయణరెడ్డి, నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

**సంక్షేమం కావాలంటే మళ్లీ జగనన్నే రావాలి**

వాకాడు : అర్హులకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కావాలంటే మళ్లీ జగనన్నే రావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పూడిరాయిదొరువు గ్రామ సచివాయం వద్ద బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. నాయకులు కొడవలూరు దామోదర్‌రెడ్డి, రౌతు రామకృష్ణ, బూదనం వెంకటరత్నం, నలగామల మధురెడ్డి, వాకాటి నాగభూషణమ్మ, సుధాకర్‌నాయుడు, కోటిరెడ్డి, రవీంద్ర పాల్గొన్నారు.

**'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే'**

సైదాపురం(వెంకటగిరి) : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. పట్టణంలోని 5వ వార్డు అమ్మవారిపేట సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, విప్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్ నారి శేఖర్, కందాటి కళ్యాణి, నేతలు తలపల మల్లికార్జున్, సిహెచ్ మురళి, మనోహర్ పాల్గొన్నారు.


డక్కిలి: పాతనలపాడులో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జేసీఎస్ తదితరులు


వెంకటగిరి రూరల్ : బోర్డును ఆవిష్కరిస్తున్న కాల్తీరెడ్డి శ్రీనివాసులరెడ్డి తదితరులు


వాకాడు: పార్టీ జెండాను ఎగురవేస్తున్న మండల నేతలు


నాయుడుపేట టౌన్ : బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న జేసీఎస్ కన్వీనర్ కుమార్, అధికారులు, నాయకులు


నాయుడుపేట: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


బాలాయపల్లి : నిడిగల్లులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తదితరులు


సైదాపురం: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నేతలు


కలువాయి: ఉయ్యాలపల్లిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు


పెళ్లకూరు: పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


దొరవారిసత్రం : కపత్రాలను విడుదల చేస్తున్న అధికారులు, నాయకులు


చిల్లకూరు: నెలబల్లిరెట్టపల్లి సచివాలయ వద్ద బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

## పేదల పక్షపాతి జగనన్న


ప్రజాతీర్పును కోరుతున్న మధుసూదనరెడ్డి

పుత్తూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలుచేస్తూ పేదల పక్షపాతిగా చెరగని ముద్ర వేసుకున్నారని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి తెలిపారు. మండలంలోని ఉత్తరపుకండ్రిగ గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనుల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. దీన్ని తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలని కోరారు.

## తీర ప్రాంత గ్రామాల్లో అధికారుల పర్యటన


కారికాడులో ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

దొరవారిసత్రం : మండలంలోని తీరప్రాంత గ్రామాలైన కారికాడు, వేలికాడు, మీజూరు, నాగినేరిలో బుధవారం అధికారులు పర్యటించారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఏమైనా విపత్తులు నెలకొంటే అన్ని చర్యలూ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేసినట్లు వివరించారు. ఎంపీడీవో రఘురామయ్య, ఎస్‌ఐ తిరుమలరావు ఉన్నారు.

## ఒరవ కాలువ ఆక్రమణలు తొలగించండి


తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చిన పెంటపాడు రైతులు

చిల్లకూరు : చెరువులకు సాగునీరు అందించే ఒరవ కాలువ ఆక్రమణలను తొలగించాలని పెంటపాడు, నాంచారమ్మపేట రైతులు కోరారు. వారు బుధవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఎర్రగుంటకు సర్వే నంబర్లు 409, 407, 406, 405, 89లలో ఉన్న ఒరవ కాలువ ద్వారా నీరు వచ్చేదని తెలిపారు. దాన్ని కొంతమంది ఆక్రమించుకోవడంతో నీరు రావడం లేదని వాపోయారు. ఆక్రమణలను తొలగించి చెరువుకు నీరు వచ్చేలా చూడాలని కోరారు. తహసీల్దార్ మాట్లాడుతూ భూమిని సర్వే చేసి ఆక్రమణలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటరమణయ్య, పులయ్య, రాఘవయ్య, ఎస్‌ఎం బాషా, ఈశ్వరయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీకాంత్, జయరామయ్య పాల్గొన్నారు.

## పక్కాగా కుల గణన చేపట్టాలి


డక్కిలి: మాట్లాడుతున్న డీఎల్‌డీవో వాణిరెడ్డి


పెళ్లకూరు: మాట్లాడుతున్న జిల్లా అధికారి సత్యనారాయణ

బాలాయపల్లి (డక్కిలి): కుల గణనను పక్కాగా చేపట్టాలని గూడూరు డీఎల్‌డీవో వాణిరెడ్డి ఆదేశించారు. బాలాయపల్లి వైఎస్సార్ క్రాంతి పథం, డక్కిలి ఎంపీడీవో కార్యాలయాల్లో బుధవారం కుల గణనపై శిక్షణ ఇచ్చారు. బాలయపల్లి, డక్కిలి ఎంపీడీవోలు ప్రమీలారాణి, ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

**సైదాపురంలో..**

సైదాపురం: ఎంపీడీవో కార్యాలయంలో బుధవా రం కుల గణనపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ కులగణనను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ప్రతి సచివాల యం పరిధిలో 27 నుంచి కుల గణన చేపట్టాలన్నారు.

**రాపూరులో..**

రాపూరు: మండలంలో కులగణన సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో అప్పాజీ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కులగణనపై సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. స్పెషల్ ఆఫీసర్లు రామకృష్ణ, మాస్టర్ ట్రైనీస్ అనాల్ప, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**పెళ్లకూరులో..**

పెళ్లకూరు: మండలంలో కుల గణనను సక్రమంగా చేపట్టాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.సత్యనారాయణ ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కుల గణనపై శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్ బాబు పాల్గొన్నారు.

**వెంకటగిరి రూరల్‌లో...**

వెంకటగిరి రూరల్ : కుల గణనను పక్కాగా చేపట్టాలని జిల్లా ట్రైనర్, సోషల్ వెల్ఫేర్ డీడీ చెన్నయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కుల గణనపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

**కోటలో...**

కోట: కుల గణనను పకడ్బందీగా చేపట్టాలని నోడల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎంపీడీవో గోపీనాథ్ ఆదేశించారు. వారు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కులగణనపై అధికారులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ పద్మావతి, భవాని, ఈవోపీఆర్డీ నయీమ్ పాల్గొన్నారు.

### భూ సర్వేను వేగవంతం చేయండి

రాపూరు: మండలంలో భూ సర్వేను వేగవంతం చేయాలని నెల్లూరు ఆర్డీవో మలోల తెలిపారు. ఆయన బుధవారం రాపూరు మండలంలో జరుగుతున్న భూసర్వేను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సర్వే 9 గ్రామాల్లో చివరి దశలో ఉందని తెలిపారు. మిగిలిన గ్రామాల్లోనూ వేగవంతం చేయాలని ఆదేశించారు. గిలకపాడు, రావిగుంటపల్లిలో బుధవారం నుంచి ప్రారంభమైనట్లు చెప్పారు. తహసీల్దార్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్వో ప్లాంట్ ప్రారంభం

కలువాయి: మండలంలోని నూకనపల్లిలో రూ.5 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు శుద్ధి చేసిన నీటిని ఇవ్వాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, సర్పంచ్ సుంకు మౌనిక, ఎంపీటీసీ ప్రభావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### సహకార సొసైటీల్లో రైతు నేస్తం


సమావేశంలో మాట్లాడుతున్న సరిత

గూడూరు రూరల్ : ఎన్‌డీసీసీ బ్యాంకుల ఆధ్వర్యంలోని సహకార సొసైటీల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం చేపడుతున్నట్లు కేంద్ర సహకార బ్యాంకు సీఈవో వై.సరిత తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గూడూరు డివిజన్‌లోని సహకార సంఘాల సీఈవోలు, బ్రాంచ్ మేనేజర్లకు రైతు నేస్తంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం డిసెంబర్ 1 నుంచి 15 లోపు రూ.330 చెల్లించి బ్యాంకులో ఖాతా తెరిచిన వారికి ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. సమావేశంలో డీజీఎంలు నాగేంద్రకుమారి, దయాకర్ రెడ్డి, మధు, ఏజీఎం చంద్ర, గూడూరు బ్రాంచ్ మేనేజర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

### కండలేరులో 11.142 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుదవారం నాటికి 11.142 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లో లెవల్ స్లూయిజ్‌కు 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సేవలే ఆర్టీసీ లక్ష్యం


మాట్లాడుతున్న ద్వారకా తిరుమలరావు

గూడూరు రూరల్ : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు ఆదేశించారు. ఆయన బుధవారం గూడూరు ఆర్టీసీ బస్ డిపోను పరిశీలించారు. అనంతరం ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా రవాణా సంస్థ ఆధ్వర్యంలో కొత్తగా 1500 బస్సులు కొనుగోలు చేశామన్నారు. వాటిని వచ్చే ఐదు నెలల్లో పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 100 ఎలక్ట్రికల్ బస్సులు సేవలు అందిస్తున్నాయని, త్వరలో 1000 బస్సులను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈడీఏ బ్రహ్మానందరెడ్డి, డీపీటీవో చెంగల్‌రెడ్డి, గూడూరు డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సీటీఎం భాస్కర్‌రెడ్డి, నెల్లూరు జోన్ విజిలెన్స్, సెక్యూరిటీ అధికారి ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం



గూడూరు రూరల్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అగ్నిమాపక ఉద్యోగి కుటుంబానికి అండగా ఉంటామని తిరుపతి జిల్లా అగ్నిమాపక అధికారి జాస్తి రమణయ్య తెలిపారు. ఆయన బుధవారం గూడూరులోని అగ్నిమాపక కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ పి.శశి కుటుంబ సభ్యులకు రూ.2.26 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పనిచేస్తూ విధుల్లో మంచి పేరు తెచ్చుకున్న శశి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి చేయూత ఇచ్చేందుకు సిబ్బంది ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పరిహారాన్ని త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో గూడూరు అగ్నిమాపక అధికారి చలమయ్య, అగ్నిమాపక రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కిరణ్‌కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు హరిబాబు, జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఇలియాజ్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న హెచ్‌ఎం

చిల్లకూరు :క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని నెల్లబల్లి రెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మీ తెలిపారు. పాఠశాలలో బుదవారం అంతర్గత క్రీడా పోటీలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఆడుదాం ఆంధ్రకు ముందుగా విద్యార్థులకు శిక్షణ ఇస్తూ అంతర్గత క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నెల్లూరుకు చెందిన ఆర్‌ఆర్ స్పోర్ట్స్ వారు 30 జతల క్రీడా దుస్తులు అందించారు. అనంతరం అథ్లెటిక్స్, కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పీఈటీలు ఎస్‌కే మస్తాన్‌బీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'అక్రమ మైనింగ్ చేసింది టీడీపీ నాయకులే'

సైదాపురం: మండలంలో అక్రమ మైనింగ్ చేసింది టీడీపీ నేతలేనని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. వారు బుధవారం సైదాపురం సొసైటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేసిన ఆరోపణలను ఖండించారు. మండలంలో ఉన్న సగం యార్డులన్నీ టీడీపీ నేతల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని విమర్శించారు. అక్రమ మైనింగ్ చేసి కోట్లు కొల్లగొట్టారని దుయ్యబట్టారు. బురద చల్లేందుకే తమ పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల తిప్పిరెడ్డిపల్లిలో అక్రమ మైనింగ్ చేస్తున్న 8 వాహనాలు టీడీపీ నేతలకు చెందినవి కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేకుంటే తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సొసైటీ అధ్యక్షుడు గోగినేని శివకుమార్, వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్, నేతలు మాలకొండారెడ్డి, అబ్బిరాజు, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి రమేష్, పెంచలయ్య, ఈశ్వరయ్య, శివకుమార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.